ఆయుధపూజ చేస్తున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

ఆయుధపూజ నిర్వహించిన ఎస్పీ

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 10 : దసరా పండుగను పురస్కరించుకొని గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆయుధ పూజ చేశారు. అనంతరం అన్ని వాహనాలకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామేశ్వర్, ఏఆర్ ఎస్పీ భరత్, డీఎస్పీ శ్రీనివాస్, సీఐ కనకయ్య, ఆర్ఐ జగన్, ఎంటీవో ఆర్ఐ రాఘవరావు, ఎస్సై గోవర్ధన్, ఆర్ఎస్సై గౌస్‌పాషా, కళ్యాణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్‌లో..

చారకొండ, అక్టోబర్ 10 : దసరా పర్వదినం సందర్భంగా గురువారం మండల కేంద్రంలో విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఏఈ జానకిరాంనాయక్ ఆయుధ పూజ చేశారు. కార్యక్రమంలో ఏఎల్ఎంలు బాలునాయక్, వెంకటయ్య, లైన్‌మెన్లు శేఖర్, శ్రీను, సిబ్బంది శ్రీశైలం, చందులాల్, దయాకర్, మహేశ్, రాజేశ్, గణేశ్, రవి పాల్గొన్నారు.

అధికారులు సిద్ధంగా ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

- కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 10 : పైలట్ ప్రాజెక్టు ద్వారా చేపట్టిన డిజిటల్ కార్డుల సర్వేను ప్రామాణికంగా తీసుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో నిర్వహించే సర్వే ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ సంతో ష్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవసహాయంతో కలిసి ఆర్డీవోలు, తాసీల్దార్లు, ఎంపీడీవోలు, కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులతో డిజిటల్ కార్డుల సర్వేపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి సంబంధిం చి ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో పైలట్ ప్రాజెక్టు ద్వారా చేపట్టిన కుటుంబ డిజిటల్ కార్డుల సర్వేలో పకడ్బం దీగా పూర్తి చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ని అన్ని గ్రామ పంచాయతీల్లో, మున్సిపాలిటీల్లో చేపట్టిన డిజిటల్ కార్డుల సర్వేను ప్రామాణికంగా తీసుకొని జిల్లాలో విజయవంతంగా చేప ట్టాలని అధికారులను ఆదే శించారు.

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. మండలంలోని పెద్దముద్దునూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలోని ఫార్మసీ విభాగాన్ని పరి శీలించారు. అలాగే దవాఖానకు వచ్చిన రోగులతో మాట్లాడి దవాఖానలో మెరుగైన వైద్యం సరిగా అందుతుందా లేదా అని ఆరాతీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం కల్పించిన మౌలిక వసతులను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. వైద్య సిబ్బంది సకాలంలో విధులకు చేరుకోవాలని సూచించారు.

ఆశ వర్కర్లు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ దవాఖానల్లో అందుతున్న వైద్య సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసు కోవాలని తెలిపారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో దవా ఖన సిబ్బంది, అధికారులు ఉన్నారు.

మత్తు పదార్థాలతో మానసిక రోగులుగా మారుతున్నారు

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి సబిత

- సీనియర్ సివిల్ జడ్జి సబిత

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 10: ప్రతిఒక్కరూ మానసిక రోగులుగా మారడానికి మత్తు పదార్థాలే ప్రధాన కారణమని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సబిత పేర్కొన్నారు. గురువారం అంతర్జాతీయ మానసిక రోగుల దినోత్సవం సందర్భంగా జిల్లా దవా ఖానలో సమావేశం నిర్వహించారు. దవా ఖాన సూపరింటెండెంట్ రఘు అధ్య క్షత నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నేటి భావి భారత పౌరులు మత్తు పానీయాలను అలవాటు చేసుకొని మానసిక రోగులుగా మారి బంగారు భవిష్యత్తును చీకటిమయం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. మత్తుకు అలవాటుపడి మహి ళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు, తాగిన మైకంలో తోటి వ్యక్తులతో ఘర్షణలకు దిగి నేరాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. చిన్న వయస్సు నుంచే యువత మత్తు పదార్థాలకు బానిసలు కావడంతో ప్రశాంతతను కోల్పో యి మానసిక రోగులుగా మిగిలిపోతున్నారని ఆ వేదన వ్యక్తం చేశారు. సెల్‌ఫోన్ వాడకంతో ప్రతి ఒక్కరి జీవితంలో ఆటంకంగా మారిందన్నారు. మారిన జీవనశైలి యాంత్రిక జీవన విధానంతో ప్రతి ఒక్కరూ మానసిక ప్రశాంతతను కోల్పోయి మానసిక రోగులుగా మారుతున్నారన్నారు. ఈ సమస్యను అధిగమించాలంటే క్రమం తప్పకుండా వ్యాయామం, యోగా, తోటి వారితో స్నేహం చేయడం అలవాటు చేసుకుంటే పూర్తిగా నివారించే అవకాశం ఉందని పేర్కొన్నారు. అనంతరం దవాఖానలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ రఘు, వైద్యులు రవిశంకర్, డాక్టర్ వెంకటదాసు, డాక్టర్ శ్రీనివాసులు, మానసిక వైద్యాధికారులు అంబు జ, న్యాయవాదులు మధుసూదన్‌రావు, బ్రహ్మేశ్వర్, శ్యాంప్రసాద్ రావు, రాంబాబు, రాంచందర్, కుమార్, కోర్టు సిబ్బంది కేశవరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

మానసిక ప్రశాంతతోనే సంపూర్ణ ఆరోగ్యం

- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి స్వరాజ్యలక్ష్మి

ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 10: మానసిక ఆరోగ్యంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, మనసు బాగుంటే ఆనందం మీవెంటే ఉంటుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి స్వరాజ్యలక్ష్మి అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం, ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ప్రాంగణంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని డీఎంహెచ్‌వో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానసిక సమస్యలను ముందస్తుగా గుర్తిస్తే ప్రాథమిక స్థాయిలోనే నివారించవచ్చని, వ్యక్తుల ప్రవర్తనలో మార్పులను గమనించి చికిత్స చేయించడంలో కుటుంబ సభ్యులు పాత్ర ముఖ్యమన్నారు. ప్రస్తుత జీవన శైలిలో ఉరుకుల పరుగుల జీవితంలో వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతిఒక్కరూ మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. అలాంటి ఒత్తిళ్లను అధిగమించాలంటే మనసును ప్రశాంతంగా ఉంచాలని, అప్పుడే సంపూర్ణ ఆరోగ్యంతోపాటు ఆనందం మీవెంట ఉంటుందన్నారు. కార్యక్రమంలో అదనపు వైద్యాధికారి వెంకటదాసు, ప్రొగ్రాం అధికారులు డాక్టర్ రవికుమార్‌నాయక్, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ కృష్ణమోహన్, వైద్యాధికారులు, సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మెడిసిన్ విద్యార్థినికి అభినందనలు

వెల్దండ, అక్టోబర్ 10 : మండల కేంద్రానికి చెందిన రామకృష్ణ కూతురు హాసినిని ర్మల్ జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. దీంతో శుక్రవారం మండల కేంద్రంలో హాసినిని ఫుడ్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. అదేవి ధంగా మండల పరిధిలోని చొక్కన్నపల్లి గ్రామానికి చెందిన రేషన్‌డీలర్ జంగయ్య కుమారుడు అజయ్‌కుమార్ టీచర్ ఉద్యోగానికి ఎంపికకావడంపై హర్షం వ్యక్తం చేస్తూ అజయ్ తండ్రి జంగయ్యను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి, నాగులునాయక్, మధుసూదన్‌రెడ్డి, ప్రభాకర్, జంగయ్య, రవిగౌడ్, శ్రీను ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకోవాలి

అచ్చంపేట, అక్టోబర్ 10: ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటను సీఎం రేవంత్‌రెడ్డి నిల బెట్టు కోహాలని మాదిగ హక్కుల దండోరా పోరాట రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్‌మాదిగ డిమాండ్ చేశారు. గురువారం అచ్చంపేటలో అచ్చంపేట నియోజకవర్గస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. మాదిగలు అన్ని విధాలుగా నష్టపోయారని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీఎం రేవంత్‌రెడ్డి వర్గీకరణ చేసి మాదిగల పక్షపాతిగా నిరూపించుకోవాలన్నారు. వేసిన కమిటీ కాలయాపన కాకుండా చిత్తశుద్ధితో పనిచేసి ప్రక్రియ త్వరితగతిన ముగించాలని సూచించారు.

కార్యక్రమంలో సంఘం నాయకులు వడ్డే రాజు, సైదులు, వినోద్, మధు, శివ పాల్గొన్నారు.

తేది: 10.10.2024

బహిరంగ ప్రకటన

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, కల్వకుర్తి శాఖ, శ్రీమతి కంబాల అలివేలు భర్త కంబాల లక్ష్మయ్య యొక్క ఫైల్ నం. 7001290001338ను లీగల్ ఒపీనియన్ కొరకు నాకు అప్పగించినదని ఇందుమూలంగా సాధారణ ప్రజలకు తెలియజేస్తున్నాను. దాఖలు చేసిన డాక్యుమెంట్లలో లింక్ డాక్యుమెంట్ల సర్టిఫైడ్ కాపీ అనగా SRO కల్వకుర్తి పరిధి, నాగర్‌కర్నూల్ జిల్లా, కల్వకుర్తి టౌన్, మండలం మరియు మున్సిపాలిటీ, బాలాజి నగర్ కాలనీలోని సర్వే నెం.99/116లో గల 200 చ.గజాలు లేదా 167 చ.మీటర్లు విస్తీర్ణం, ప్లాట్ నెం.43 మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.38, దక్షిణం: బండ్ల బాట, తూర్పు: 25అ.వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నం.42 కు సంబంధించి కంబాల లక్ష్మయ్య పేరున బవండ్ల రజిత ద్వారా ఎగ్జిక్యూట్ చేసిన సేల్ డీడ్ నం. 3047/2014, తేది: 04.04.2014 ఉన్నది. విచారణ సమయంలో ఒరిజినల్ పోయినదని తెలియజేశారు.

డాక్యుమెంట్ల అక్రమ స్వాధీనంలోగల వ్యక్తి/వ్యక్తులతో వ్యవహరించరాదని ఇందుమూలంగా సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది. పోయిన డాక్యుమెంట్ ఆధారంగ పైన తెలిపిన ఆస్తికి సంబంధించి ఎవరైనా వ్యక్తి/ వ్యక్తులు ఏవైనా వ్యవహారాలు కుదుర్చుకుంటే వారి స్వంత నష్టపూచీపై చేసినట్లవుతుంది మరియు అటువంటి వ్యవహారాలు పరిగణించబడవు.

పై డాక్యుమెంట్ ఎవరికైనా దొరికితే ఈ నోటీసు ప్రచురణ నుండి 15 రోజులలోగా దిగువ చిరునామాలో వాటిని అందజేయాలి.

సదరు ఆస్తిపై ఎవరికైనా ఏదేని క్లెయిమ్/ప్రయోజనం /వివాదం ఉన్నట్లయితే నోటీసు ప్రచురణ నుండి 15 రోజులలోగా దిగువ సంతకందారుకు తెలియజేయాలి. లేనిచో సదరు ఆస్తిపై తదుపరి క్లెయిమ్ అనుమతించబడదు.

సం/– T.N. హరిప్రియ, అడ్వకేట్
2-17-76/2/46, రాఘవేంద్రనగర్ కాలనీ,
సర్వే ఆఫ్ ఇండియా ఎదుట, ఉప్పల్ రోడ్,
హైదరాబాద్-500 039. **ఫోన్: 9848219788**

మైలారం గుట్టపై మైనింగ్‌ను ఆపాలి

- పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్

మైలారంలో మైనింగ్ తవ్వకాలను పరిశీలిస్తున్న లక్ష్మణ్

బల్మూరు, అక్టోబర్ 10 : మండలంలోని మైలారం గుట్టపై జరుగుతున్న మైనింగ్ పనులను నిలిపివేయాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గురువారం మైనింగ్ పనులను పౌరహక్కుల సంఘం నాయకులు గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రకృతిని విధ్వంసం చేస్తున్నా ప్రభుత్వం గానీ, అధికారులు గానీ పట్టించు కోవడం లేదన్నారు. పోలీసుల బందోబస్తుతో మైనింగ్ పనులు చేపడుతున్నారని, దీంతో గ్రామంలో అనేక విధాలుగా నష్టం జరుగుతుందన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు వేయరు గానీ.., గుత్తేదారులకు మద్దతుగా గుట్టకు మ ట్టి రోడ్లు వేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. మైనింగ్‌ను శాంతియుతంగా ఆపే వరకు ఉద్యమం కొనసాగిస్తామన్నారు. గ్రామస్తులకు అండగా ఉండాల్సి న అధికారులు.. నోట్ల కట్టల కోసం గుత్తేదారులకు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. ప్రకృతిని పరిశీలించడానికి పోలీసుల అనుమతి తీసుకోవడం దారుణంగా ఉందన్నారు. అనంతరం పోలీసులతో వాగ్వివాదం చోటు చేసుకున్నది. కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం నాయకులు నారాయణరావు, తిరుమలయ్య, సుభాన్, జైపాల్, రమేశ్‌చంద్ర, గ్రామస్తులు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సత్యంగౌడ్ పాల్గొన్నారు.

సోమశిల ఎకో పార్కులో సఫారీ

సోమశిల ఎకో పార్కు వద్ద ఉన్న సఫారీ వాహనం

కొల్లాపూర్, అక్టోబర్ 10 : పర్యాటకరంగానికి ప్రసిద్ధిగాంచిన సోమశిల ఎకో పార్కులో గురువారం నుంచి సఫారీ ట్రయల్ రన్ ప్రారంభమైంది. ప్రకృతి అందాలను తిలకించేందుకు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ రెండు సఫారీ వాహనాలతో 10కిలోమీటర్ల దట్టమైన నల్లమల చుట్టూ తిరిగారు. వాచ్ టవర్ వరకు సఫారీ ఉంటుందని ఫారెస్ట్ రేంజర్ చంద్రశేఖర్ తెలిపారు. వాహనంలో ఏడుగురు ప్రయాణం చేయవచ్చని, ఒక్కరికి రూ.200 చొప్పున చార్జీ వసూలు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే శ్రీశైలం బ్యాక్ వాటర్‌లో టూరిజం శాఖ పర్యాటకుల కోసం లాంచీని నడుపుతుండగా, ఎకో పార్కులో సఫారీ కూడా ప్రారంభం కావడంతో ప్రకృతి ప్రేమికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మూడు రోజులు మార్కెట్‌కు సెలవు

అచ్చంపేట, అక్టోబర్ 10: అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌లో మూడు రోజులపాటు క్రయ విక్రయాలు నిలిపివేస్తున్నట్లు కార్యదర్శి నర్సింహులు గురువారం ప్రకటనలో తెలిపారు. దసరా పండుగను పురస్కరించుకొని ఈనెల 11 నుంచి 13వ తేదీ వరకు మార్కెట్‌లో ఎలాంటి క్రయవిక్రయాలు ఉండవన్నారు. వ్యాపారస్తులు, హమాలీలు, కూలీలు పండుగ వేడుకలలో ఉంటారని, కావున మూడు రోజులు మార్కెట్‌కు సెలవు ఉంటుందన్నారు.

కార్మికుల ఉసురు తగులతుంది

ధర్నా చేస్తున్న కార్మికులు

పెంట్లవెల్లి, అక్టోబర్ 10 : గ్రామ పంచాయతీ కార్మికుల ఉసు రు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులతుందని సీపీఎం నాయకుడు ఈశ్వర్ అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని సీపీఎం ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన కార్మికులు గురువారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ రెక్కాడితే గానీ డొక్కాడని కార్మికులకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో పండుగ పూట కూడా పస్తులుండే కర్మ పట్టిందన్నారు. ఇందిరమ్మ రాజ్యం.. ఇంటింటా సౌభాగ్యం అంటే ఇదేనా అని రాష్ట్ర ప్ర భుత్వాన్ని ప్రశ్నించారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, ప్రమాద బీమా, ఎస్ఐ, పీఎఫ్ వంటి వసతులు కలిపించి వారిని పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, లక్ష్మి, నాయకులు బాలరాజు, శాలమ్మ, కాశీం, ఈశ్వరమ్మ, రామస్వామి, చందు, చెన్నమ్మ, పద్మ, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

కల్వకుర్తిరూరల్, అక్టోబర్ 10 : స్త్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని డీఆర్డీవో చిన్న ఓబులేశ్ అన్నారు. గురువారం మండలంలోని జీడిపల్లిలో నిర్వ హించిన మహిళా శక్తి కార్యక్రమంలో గ్రామానికి చెందిన లావణ్య మదర్ యూనిట్ కార్యక్రమ ప్రారంభోత్సవానికి డీఆర్డీవో, అదనపు డీఆర్‌డీవోలు హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు డీఆర్డీవో లక్ష్మీనారాయణ, ఎంపీడీవో వెంకట్రాములు, ఏపీఎం ఉన్నారు.

పిడుగుతో తప్పిన ప్రమాదం

కొల్లాపూర్, అక్టోబర్ 10: మండలంలోని రామాపురం గ్రామ శివారులోని ఆకుతిప్ప వద్ద వ్యవసాయ పొలంలో పని చేస్తున్న రైతుకు గురువారం పిడుగు నుంచి ప్రమాదం తప్పింది. రామా పురానికి చెందిన శేఖర్ తన వ్యవసాయ పొలంలో పని చేస్తుండగా భారీ ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. ఆ రైతుకు సమీపంలోనే భారీ శబ్దంతో పిడుగు పడిందిర. దీంతో శేఖర్‌కు స్వల్పగా యాలయ్యాయి. అతడికి కొల్లాపూర్ ప్రభుత్వ దవాఖానలో ప్రాథమిక చికిత్స అందించారు.

840 కిలోల నల్లబెల్లం స్వాధీనం

కల్వకుర్తి, అక్టోబర్ 10 : ఎక్సైజ్ దాడుల్లో 840కిలోల నల్లబెల్లం, 40 కిలోల పటిక, 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్న ఘటన గురువారం చోటు చేసుకున్నది. కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి తెలిపిన కథనం మేరకు అచ్చంపేట మండలం సిద్దాపూర్ గ్రామానికి మహీంద్ర జైలో వాహనంలో నల్ల బెల్లాన్ని తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు మహబూ బ్‌నగర్ ఎన్‌ఫోస్‌మెంట్ టీం, కల్వకుర్తి ఎక్సైజ్ సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో గురువారం తెల్లవారుజామున వెల్దండ మండల కేంద్రంలో శ్రీశైలం– హైదరాబాద్ ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో వాహనం తనిఖీ నిర్వ హించగా 28 బస్తాల్లో తరలిస్తున్న 840 కిలోల బెల్లంతో పాటు 40 కిలోల పటిక, 10లీటర్ల సా రా స్వాధీనం చేసుకొని వాహనాన్ని సీజ్ చేసి అమనగల్లు మండలం సరికొండకు చెందిన రమేశ్‌ను అరెస్ట్ చేశామని సీఐ చెప్పారు. కార్యక్రమంలో ఎన్ ఫోర్స్‌మెంట్ సీఐ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్సై సృజన్, సిబ్బంది రామకృష్ణారెడ్డి, జనార్దన్‌రెడ్డి, మనీందర్, పరశురాం, తాజుద్దీన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మేనేజర్‌కు సమ్మె నోటీసు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 10 : నాగర్‌కర్నూల్ మున్సిపల్ కార్మికులు గురువారం మేనేజర్‌కు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ 2022 డిసెంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచితే ఇప్పటి వరకు కూడా మున్సిపల్ కార్మికులకు ఏరియర్స్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, దీంతోపాటు కార్మికులకు ఎన్నికల డ్యూటీలో కూడా ఇష్టానుసారంగా ఉపయోగించుకొని కనీసం ఒక్క రూపాయి కూడా ఎన్నికల డబ్బులు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ఈనెల 15వ తేదీలోగా మున్సిపల్ సిబ్బంది సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును మున్సిపల్ మేనేజర్‌కు అందజేశారు. కార్యక్రమంలో కార్మికుల యూనియన్ అధ్య క్షుడు భీముడు, కార్యదర్శి బాలరాజు, కుర్మయ్య, పాషా, వెంకటేశ్, సత్యం, ప్రవీణ్ పాల్గొన్నారు.

రెవెన్యూ కార్యాలయం వద్ద ఆందోళన

తిమ్మాజిపేట, అక్టోబర్ 10 : మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం ఎదుట గురువారం తిమ్మాజిపేట గ్రామస్తులు ఆందోళన నిర్వహించారు. తిమ్మాజిపేటకు చెందిన సాయికృష్ణ, శివ, శ్రీకాంత్‌లు ఇప్పలపల్లి శివారులో ఉన్న తమ పొలాన్ని, తమకు తెలియకుండా వేరే వ్యక్తిపేరుపై పట్టా చేశారంటూ ఆందో ళన వ్యక్తం చేశారు. వీరికి స్థానిక బీఆర్ఎస్, బీజేపీ నాయకులు మద్దతు తెలిపి రెవెన్యూ కార్యాలయంలో బైఠాయించారు. దీనికి తాసీల్దార్ రామకృష్ణయ్య వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. కోర్టు అర్డర్ ప్రకారం మార్పు జరిగిందని తెలిపారు. దీనిపై తాసీల్దార్‌ను వివరణ కోరగా ట్రిబ్యునల్ తీర్పు మేరకు గతంలో పనిచేసిన తాసీల్దార్ దీనిని అమలు చేశారన్నారు.

హైడ్రా పేరుతో పరేషాన్ చేస్తున్న ప్రభుత్వం

కొల్లాపూర్, అక్టోబర్ 10 : కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో పేద ప్రజలను పరేషాన్ చేస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావు అన్నారు. గురువారం మండలంలోని సోమ శిలో నియోజకవర్గంలోని ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజసమస్యలను ప్రభుత్వం గా లికి వదిలేసిందన్నారు. సమావేశంలో నాయకులు రమేశ్, శేఖర్‌గౌడ్, ధారాసింగ్, రామన్ గౌడ్, మూలే భరత్ ఉన్నారు.

కొల్లాపూర్ ఆర్డీవోగా యాదగిరి

కొల్లాపూర్, అక్టోబర్ 10: కొల్లాపూర్ నూతన రెవెన్యూ అధికారిగా యాదగిరి గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఆర్డీవో నాగరాజుపై పలు ఆరోపణలు రావడంతో సీసీఎల్ఏ సస్పెండ్ చేసింది. దీంతో నాగర్‌కర్నూల్ పీఆర్ఎల్‌లో డిప్యూటీ కలెక్టర్‌గా ఉన్న యాదగిరికి ఆర్డీవో బాధ్యతలు అప్పగించింది. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వా రి న్యాయమైన సమస్యలను పరిష్కరిస్తామని ఆర్డీవో యాదగిరి తెలిపారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

అచ్చంపేటటౌన్, అక్టోబర్ 10 : జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మంతటి నారాయణను గురువారం పెన్షనర్ల భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్య క్షుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నారాయణ ఏ పాఠశాలలో పనిచేసిన అక్కడి విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తూ పాఠశాలకు, విద్యార్థులకు కావాల్సిన వనరులను కల్పించి వారి అభివృద్ధి కి తోడ్పడినట్లు తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు జంగిరెడ్డి, ప్రభాకర్, కుమారస్వామి, సాయిలు, జగాల్‌రెడ్డి, ఖాజా మహియొద్దీన్, శంకర్, రామస్వామి, రామచంద్రయ్య, గఫార్, రామచంద్రారెడ్డి, ముత్యాలు, యూసుఫ్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చారకొండ, అక్టోబర్ 10 : మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన జంగయ్య అనారోగ్యానికి గురికావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధికి దర ఖాస్తు చేసుకున్నాడు. కాగా ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.55వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ నాయకుడు మల్లేశ్‌యాదవ్ గురువారం బాధితుడి గృహానికి వెళ్లి జంగయ్య అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నిజాం, అంజయ్య, శ్రీను ఉన్నారు.

ఫర్టిలైజర్ దుకాణం తనిఖీ

బిజినేపల్లి, అక్టోబర్ 10: మండలంలోని పాలెం, బిజినేపల్లి, వట్టెం గ్రామాల్లోని ఫర్టిలైజర్ దుకా ణాలను ఏవో నీతి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు, ఎరువుల వివరాలను పరిశీలించారు. డీలర్లు ఎరువులను ఈ పాస్ మిష న్ ద్వారానే విక్రయాలు జరపాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, ఏఈవోలు ఉన్నారు.

చిరుతకు పోస్టుమార్టం

కొల్లాపూర్, అక్టోబర్ 10 : కొల్లాపూర్ మండలం అమరగిరి నల్లమల అటవీ ప్రాంతంలో మృతిచెందిన చిరుతకు బుధవారం డీఎఫ్‌వో రోహిత్ గోపిడి, ఫారెస్ట్ రేంజర్ చంద్రశేఖర్ సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించి మరిన్ని పరీక్షల కోసం చిరుత శరీరంలోని కొన్ని ముఖ్యమైన భాగాలను హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపించారు. ప్రాథమికంగా అధికారులు చిరుత సహజ మరణంగా భావిస్తున్నప్పటికీ మృతిచెందిన ప్రదేశాన్ని బట్టి పలు అనుమానాలకు తావిస్తున్నది. కొన్ని రోజులుగా మేకలను గుర్తు తెలియని జంతువులు తింటున్నట్టు వినికిడి నైపథ్య